## క్లుప్తంగా

### మనో ధైర్యాన్ని కల్పించాలి



**ఎలకుర్రు(పామర్రు):** దివ్యాంగులు తమ వైకల్యాన్ని జయించేందుకు మనోధైర్యాన్ని కల్పించాలని ప్రముఖ ఆంగ్ల ఉపాధ్యాయుడు పీ శ్రీనివాస్‌రావు అన్నారు. మండల పరిధిలోని ఎలకుర్రు గ్రామంలోని కాశీనాథుని దుర్గాంబ బుచ్చయ్య (కేడీబీ) ట్రస్టు ఆధ్వర్యంలో ప్రపంచ వైట్ కేర్ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టుకతో అంధులైన వారు బ్రెయిలీ లిపి, ఇతర మార్గాల ద్వారా విజయం సాధించిన వారికి గుర్తుగా యునైటెడ్ నేషన్స్ అక్టోబరు 15వ తేదీని ప్రపంచ వైట్ కేర్ డే గా గుర్తించిందన్నారు. ఈకార్యక్రమంలో కేడీబీ కేర్ సెంటర్ ప్రిన్సిపాల్ డి.వసుంధర, కేడీబీ ట్రస్టు నిర్వాహకులు కాశీనాథుని నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

### నేడు ఎంపీ బాలశౌరి రాక

**తోట్లవల్లూరు:** మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలశౌరి, కేడీసీసీ బ్యాంక్ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ మండలంలోని చాగంటిపాడు గ్రామంలో సోమవారం పర్యటిస్తారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి ఆదివారం తెలిపారు. గ్రామంలో ఉదయం 9 గంటలకు జరిగే పీఏసీఎస్ గోడౌన్ ప్రారంభోత్సవంలో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని వెంకటేశ్వరరెడ్డి కోరారు.

### మైక్‌సెట్ వితరణ




**మండవల్లి:** మండవల్లిలో కొలువై ఉన్న శ్రీ గంగానమ్మ ఆలయానికి ఆదివారం మండవల్లి హిందూ ధర్మ సమితి సభ్యులు మైక్‌సెట్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో విశిష్టత సంతరించుకున్న గంగానమ్మ ఆలయానికి మైక్ సెట్ అందజేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సభ్యులు సురేష్, గోపీ, సురేంద్ర, ఆది, శివకృష్ణ, శ్రీను పాల్గొన్నారు.

### చేతుల శుభ్రతతో వ్యాధులు దూరం



**మండవల్లి:** మండవల్లి గ్రామ సచివాలయ పరిధిలో ప్రపంచ చేతులు పరిశుభ్రత దినోత్సవం సర్పంచ్ మెండా ఝాన్సీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లేకుంటే అనారోగ్య సమస్యలు ఎదురౌతాయని పేర్కొన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ సీకే వెంకటరమణ, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

**స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో..**



**ముదినేపల్లి రూరల్:** ముదినేపల్లి గ్రామ సచివాలయం వద్ద స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో ఆదివారం గ్లోబల్ హ్యాండ్ వాషింగ్‌డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన అంటువ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ, కార్యదర్శి శ్యామ్, వలంటీర్లు పాల్గొన్నారు.

### దరఖాస్తుల ఆహ్వానం

**చిలకలపూడి(మచిలీపట్నం):** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టామని డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ జి గీతాబాయి ఆదివారం తెలిపారు. నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో ఫిజియోథెరపిస్ట్ రెండు పోస్టులు, స్టాఫ్ నర్స్ 24, మల్టీ రిహాబిలిటేషన్ వర్కర్ 8 పోస్టులు, మెడికల్ ఆఫీసర్ 10, ఎల్‌జీఎస్ నాలుగు పోస్టులు, సపోర్టింగ్ స్టాఫ్ మూడు పోస్టులు, సెక్యూరిటీ గార్డ్ పోస్ట్ భర్తీ చేయనున్నామని చెప్పారు. మొత్తం 52 పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామన్నారు. దరఖాస్తు ఫారాలు వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు. పూర్తిచేసిన దరఖాస్తులను ఈ నెల 20వ తేదీలోగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో అందజేయాలని కోరారు.

# దసరా మహోత్సవాలు ప్రారంభం

- సర్వత్రా శరన్నవరాత్రుల సందడి
- బాలాత్రిపుర సుందరీదేవి అలంకరణలో అమ్మవార్లు
- పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు

**కైకలూరు:** దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు గుడివాడ, పామర్రు, కైకలూరు నియోజకవర్గాల్లో వైభవంగా ఆదివారం ప్రారంభమయ్యాయి. కైకలూరులో శ్యామలాంబతల్లి క్షేత్రంలో దసరా మహోత్సవాలను ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) సతీమణి వీరాకుమారి ప్రారంభించారు. మొదటి రోజు శ్యామలాంబతల్లి బాలాత్రిపుర సుందరీదేవీ అలంకారణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ చైర్మన్ గుర్రం రాంబాబు, ఈవో వీఎన్‌కే.శేఖర్ ఆధ్వర్యంలో అమ్మవారికి పట్టు వస్త్రాలను ఎమ్మెల్యే దంపతులు సమర్పించారు. అనంతరం గోపూజ చేశారు. నియోజకవర్గ ప్రజలందరూ దసరా మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. తర్వాత ఆటపాక గ్రామంలో 19వ వార్షిక దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఎంపీపీ అడవి కృష్ణ, ఆలయ గౌరవాధ్యక్షుడు జంపన రామలింగరాజు, రామలింగేశ్వర, వేంకటేశ్వరస్వామి దేవస్థానాల చైర్మన్లు బూరుబోయిన మోహనరావు, బొప్పన శివకుమార్, ధర్మకర్తలు కురేళ్ళ మురళీకృష్ణ, బుర్ల సత్యనారాయణ, పంద్రింగి కనకదుర్గాప్రసాద్, పీఏసీఎస్ అధ్యక్షుడు పంజా రామారావు, గంగుల అశోక్, ప్రముఖులు ఉప్పులూరి శర్మ, జగన్నాథం, తెలగంశెట్టి శ్రీనివాసరావు, వడ్లాని శ్రీరామచంద్రమూర్తి, తులసి పూర్ణ, లోయ రంగారావు, బావిశెట్టి నాగేశ్వరరావు, సింగంశెట్టి రాము, కన్నా బాబు, చొప్పాల రాము, ముక్కెళ్ళ పెద్దిరాజులు, పోతన మల్లికార్జునరావు, పత్తి శ్రీను, అడుసుమిల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**వివిధ దేవాలయాల్లో...**

కైకలూరు వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో 43వ శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు కన్యకాపరమేశ్వరి అమ్మవారు కన్యాకుమారి అలంకరణలో దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సేవాసంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చొప్పెర్ల మురళీకృష్ణ, కొప్పర్తి గోపాల కృష్ణమూర్తి ఏర్పాట్లను పర్యవేక్షించారు. కైకలూరు బాబా మందిరం వద్ద దశావతార 30వ వార్షికోత్సవాలు వైభవంగా ప్రారంభించారు. షిరిడీ సాయిబాబా ధ్యాన మందిర సేవా ట్రస్టు ఆధ్వర్యంలో మొదటి రోజు మత్స్యావతారంలో బాబా దర్శనమిచ్చారు. అధ్యక్షుడు కొనిజేటి శ్రీనివాసరావు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆటపాకలో 19వ, గోనెపాడులో 17వ వార్షిక దసరా మహోత్సవాల్లో కనకదుర్గామాత బాలా త్రిపుర సుందరీదేవీ అలంకారణలో భక్తులకు దర్శనమిచ్చారు. భవానీ



కైకలూరు శ్యామలాంబ ఆలయంలో గోపూజ చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్ దంపతులు



పూల అలంకరణలో ఆకర్షణీయంగా అమ్మవారి మూలవిరాట్

మాలధారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**గుడివాడరూరల్:** దేవీశరన్నవరాత్రి మహోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తటివర్రురోడ్‌లో ఉత్సవాల్లో అమ్మవారు శ్రీబాలాత్రిపుర సుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవ కమిటీ సభ్యులు బేతంశెట్టి వెంకటరవికుమార్, ఈశ్వర్, మసిముక్కు నాగరాజు (చంటి), నాగేశ్వరరావులు పాల్గొన్నారు. చిన ఎరుకపాడులో శ్రీఅష్టలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో శ్రీబాలాత్రిపుర సుందరీదేవిగా దర్శనమిచ్చారు. దేవస్థానం వద్ద అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ట్రస్టీ బొప్పూడి సుబ్రహ్మణ్యేశ్వరరావు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దేవస్థాన కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

**గుడ్లవల్లేరు:** వేమవరంలో శ్రీ బాలా త్రిపురసుందరీ దేవిగా కొండలమ్మ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్, ఈఓ సురేష్, చైర్మన్ శేషం గోపి చేతుల మీదుగా కలశస్థాపన పూజలను చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఆలయ ధర్మకర్తలు పామర్తి వెంకటస్వామి, వల్లూరు వెంకట్రావు, బాడిగ లీలా సౌమ్య, నారేపాలెం వెంకట నిర్మల పాల్గొన్నారు.



లోకుమూడి దత్తాశ్రమంలో పూజల్లో ఎమ్మెల్యే డీఎన్నార్

### భ్రమరాంబదేవిగా అమ్మవారు

**మండవల్లి:** స్థానిక భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం అమ్మవారు శ్రీ భ్రమరాంబ దేవిగా దర్శనమిచ్చారు. పాలకోడేటి నాగ శ్రీకరసాయి, దేవస్థాన చైర్మన్ కొల్లా కృష్ణ దంపతులు పూజలు చేశారు. అర్చకుడు గూడూరు శ్రీనివాసరావు పూజలు చేయించారు. ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు పర్యవేక్షించారు. లోకుమూడి దత్తాశ్రమంలో శత చండీయాగ సహిత కోటి కుంకుమార్చన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు ప్రారంభించగా, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆశ్రమ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ గురజాడ ఉదయ్‌శంకర్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. బోళ్ల శ్రీనివాసరావు, బోళ్ల వీర రవీంద్ర భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ప్రధాన యాగ సేవాకర్తలుగా గొర్తి ప్రభాకర దీక్షితులు, హరిమోహన్ వ్యవహరించారు. ఎంపీపీ అడవి కృష్ణమోహన్, బీకేఎం నాని, పూల రాజి, వడ్లాని శ్రీరామచంద్రమూర్తి, ఎం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



వేమవరంలో బాలాత్రిపుర సుందరీ దేవిగా కొండలమ్మ

కూరాడ లాకుదిగువన శ్రీ కనకదుర్గా దేవి అమ్మవారికి కొండలమ్మ ఆలయ ధర్మకర్త కొమ్మనబోయిన రవిశంకర్ దంపతులు ప్రత్యేక పూజలు చేపట్టారు.

**పట్టువస్త్రాల సమర్పణ**

**గుడివాడ టౌన్:** పట్టణంలోని బంటుమిల్లి రోడ్‌లో వేంచేసియున్న శ్రీ భీమేశ్వరస్వామి దేవస్థానం, శంకరమఠం, శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం, శ్రీ గౌరీశంకరస్వామి దేవస్థానం, నీలామహల్ రోడ్‌లో శ్రీ విజయదుర్గ అమ్మవారి దేవస్థానం, వాసవీ చౌక్‌లో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వంటి ప్రధాన దేవస్థానాలతో పాటు పలు ఉప దేవాలయాల్లో నవరాత్రి మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. బంటుమిల్లి రోడ్‌లోని శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానంలో ఉదయం 6.40 గంటలకు వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య నవరాత్రి మహోత్సవాలు ప్రారంభించారు. అనంతరం పలు దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు జరిగాయి.

**తోట్లవల్లూరు:** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు తోట్లవల్లూరులో వైభవంగా ప్రారంభమయ్యాయి. స్థానిక శ్రీభ్రమరాంబ చెన్నమల్లికార్జునస్వామి ఆలయంలో అమ్మవారు ఆదివారం స్వర్ణకవచాలంకృత భ్రమరాంబ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. వాసవీ ఆలయంలో చైర్మన్ తాడికొండ ఉదయ సూర్య సుధాకరరావు, రమా దంపతులు, కనకదుర్గ కాలనీ వద్ద పూజా మండపంలో ముత్యాల నాగరాజు, బుజ్జి దంపతులు అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భజన కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు.

**కోరుకొల్లులో..**

**కలిదిండి:** మండలంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కోరుకొల్లు సోమేశ్వర స్వామి ఆలయంలో పార్వతీమాత బాలా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. వట్టూరి శ్రీనివాసరావు విజయలక్ష్మి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు, చైర్మన్ చెన్నంశెట్టి శ్రీనివాసరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

**పామర్రు:** స్థానిక సోమేశ్వరస్వామి ఆలయంలో, కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో, అంకమ్మతల్లి ఆలయంలో అమ్మవార్లను బాలా త్రిపుర సుందరీ దేవిగా అలంకరించారు. విశేష పూజలు నిర్వహించారు. సోమేశ్వరస్వామి ఆలయ మేనేజర్ కందుల వెంకటరెడ్డి, కన్యకాపరమేశ్వరీ ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు బొగ్గరపు సాయిబాబు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**పెద్దింట్లమ్మ దేవస్థానంలో దసరా శోభ**

**కైకలూరు:** కొల్లేటికోట పెద్దింట్లమ్మ దేవస్థానంలో దసరా మహోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఆలయ ఈవో కేవీ గోపాలరావు పర్యవేక్షించారు. దసరా సందర్భంగా అమ్మవారికి నూతన వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ, శ్రీచక్రార్చన, లలితా సహస్ర నామ కుంకుమ పూజలను అర్చకులు పేటేటి పరమేశ్వర శర్మ, నాగేశ్వరరావు, ఐలూరి వెంకటరామయ్య, చండీ పారాయణదారు తుమ్మలూరి శ్రీధర శాస్త్రి నిర్వహించారు. భుజబలపట్నంకు చెందిన ముదునూరి రామలింగరాజు, రామసీత దంపతులు పెద్దింట్లమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు ఊడిముడి సుబ్బరాజు, నేపాల వీరకుమారి, భక్తులు పాల్గొన్నారు.



తటివర్రు రోడ్‌లో బాలాత్రిపుర సుందరీదేవిగా..



అష్టలక్ష్మీ ఆలయంలో బాలాత్రిపుర సుందరీదేవిగా..



గుడివాడ భీమేశ్వరస్వామి దేవస్థానంలో పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న వేద పండితులు



తోట్లవల్లూరులో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



కోరుకొల్లులో బాలాత్రిపుర సుందరిగా పార్వతీమాత



కొల్లేటి కోటలో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



సింగరాయపాలెంలో బాలాత్రిపుర సుందరిదేవిగా..



పామర్రులో బాలాత్రిపుర సుందరీ దేవిగా కన్యకా పరమేశ్వరీ దేవి

## విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభం

- రూ.2 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణం
- సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే డీఎన్నార్

**కలిదిండి:** మండలంలో ఆరుతెగలపాడులోని కాళ్లపాలెం అడ్డ రోడ్డు వద్ద రూ.2 కోట్ల నిధులతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీన్నార్) ఆదివారం ప్రారంభించారు. సబ్‌స్టేషన్ నిర్మాణానికి సహకరించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సబ్‌స్టేషన్ నిర్మాణంతో వెంకటాపురం, గోపాలపురం, కాళ్లపాలెం, ఆరుతెగలపాడు, చింతలమోరు గ్రామాలకు శాశ్వతంగా విద్యుత్ సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ ఐనాల బ్రహ్మాజీరావు, జెడ్పీటీసీ బొర్రా సత్యవతి, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, వైస్ ఎంపీపీ కూసంపూడి కనక దుర్గారాణి, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పాము రవికుమార్, విద్యుత్ శాఖ డీఈ రామకృష్ణ, ఏడీ రామయ్య, ఏఈ మల్లికార్జునరావు పాల్గొన్నారు.



విద్యుత్ సబ్‌స్టేషన్‌ను స్విచ్ ఆన్ చేసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

## రామాలయ నిర్మాణానికి టీటీడీ సాయం



**కైకలూరు:** స్థానిక దానిగూడెం ఎస్సీ కాలనీ రామాలయ నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం–శ్రీవాణి ట్రస్టు నుంచి రూ.8 లక్షలు నగదు చెక్కు ఆదివారం అందించారు. దీంతో ఆలయ నిర్మాణానికి విశేష కృషి చేస్తున్న ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్)ను ఆయన నివాసం వద్ద ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కలసి కృతజ్ఞతలు తెలిపారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, పెంచికలమర్రు సర్పంచ్ జయమంగళ కాసులు, రామాలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఇంటి రఘు, బిరుదుగడ్డ క్రీస్తురాజు, పి.నాగరాజు, జి.శ్రీను, కొనాల అభిషేకం, కాండ్రు చంద్రమోహన్ పాల్గొన్నారు.

### సెల్ఫీ విత్ మినిస్టర్ రోజా..



కూచిపూడిలోని సిద్ధేంద్రయోగి కళాక్షేత్రం ఆవరణలో ఆదివారం పద్మభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ వెంపటి చినసత్యం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంత్రులు ఆర్కే రోజా, జోగి రమేష్, ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, కలెక్టర్ రాజాబాబు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాకారులతో కలిసి మంత్రి రోజా సెల్ఫీ దిగారు. -కూచిపూడి (మొవ్వ)

## సమాజ ఆరోగ్యానికి పచ్చదనం అవసరం

**గుడివాడ టౌన్(నందివాడ):** వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు సమాజ సేవ ప్రాతిపదికగా గుడివాడ సైకిల్‌క్లబ్ పనిచేస్తుందని క్లబ్ నిర్వాహకులు అన్నారు. ఆదివారం నందివాడ మండలం తమిరిశ గ్రామంలోని ఓ ప్రైవేటు కంపెనీ ప్రాంగణంలో సైకిల్‌క్లబ్ సభ్యులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ సైక్లింగ్ ఆరోగ్యానికి మంచిదనిభావించిన కొద్దిమందితో ప్రారంభమైన ఈ క్లబ్ ఏడాది తిరుగక ముందే పెద్ద సంఖ్యలో సభ్యులు చేరడం తద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. స్పిన్‌టెక్స్ యాజమాన్యం పచ్చదనం–పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారన్నారు. దీనిని ఆదర్శంగా తీసు కుని పట్టణంలో, నియోజకవర్గంలో గ్రీనరీ అభివృద్ధిని ప్రోత్సహించే కార్యక్రమాలు వేగవంతం చేస్తున్నామన్నారు. ఎండీ పిన్నమనేని పూర్ణవీరయ్య (బాబ్జి), ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ నందమూరి కృష్ణప్రసాద్, క్లబ్ సభ్యులు డాక్టర్ పీఎస్ఆర్‌కే ప్రసాద్, డాక్టర్ మాగంటి శ్రీనివాస్, డాక్టర్ పొట్లూరి వంశీకృష్ణ, డాక్టర్ అమర్, డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ కేశవరావు,రావి శ్రీహర్ష, టి. సాల్మన్, కొడాలి సుబ్రహ్మణ్యేశ్వరరావు పాల్గొన్నారు.



మొక్కలు నాటిన కార్యక్రమంలో సైకిల్ క్లబ్ సభ్యులు

### సమాచార హక్కు చట్టంపై అవగాహన

**మండవల్లి:** మండలంలోని కానుకొల్లులో ఆర్టీఐ వారోత్సవాల్లో భాగంగా సమాచార హక్కు చట్టంపై ఫాస్టర్ చాట్ల రమేష్ అధ్యక్షతన ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ ఎల్ఎస్ భాస్కరరావు, మండల అధ్యక్షుడు టి. అప్పారావు, వి.రాంబాబు, మరియమ్మ, శ్యామల, రామస్వామి, సీహెచ్ రమేష్, బుజ్జి, సావిత్రమ్మ పాల్గొన్నారు.

## ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

**గుడివాడ టౌన్:** స్థానిక గౌరీశంకరపురంలో శ్రీ గౌరీశంకరస్వామి దేవస్థానంలో (చిన్న శివాలయంలో) నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం జరిగింది. ఆలయ ఈఓ నటరాజన్ షణ్ముగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చైర్మన్‌గా పంచకర్ల వెంకట్, సభ్యులుగా బాలకృష్ణ, రావులకొల్లు హైమావతి, మూడెడ్ల ఉమ, నారాయణరెడ్డి, వజ్రలత, ఆత్మూరి రంగామణి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు పాలేటి శివసుబ్రహ్మణ్యేశ్వరరావు (చంటి), భీమేశ్వరస్వామి దేవస్థానం, విఘ్నేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్లు చందరాల హరిరాంబాబు, గంటా చంద్రశేఖర్, వైఎస్సార్ సీపీ నాయకులు మెరుగుమాల కాళీ, హారిక, విజయ్, తదితరులు పాల్గొన్నారు.



ఆలయ నూతన పాలకవర్గం

## బందరులో క్రాఫ్ట్ బజారు ప్రారంభం

**మచిలీపట్నంటౌన్:** నగరంలోని లేడీస్ క్లబ్ ఆవరణలో ఆదివారం క్రాఫ్ట్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో క్రాఫ్ట్ బజారును ప్రారంభించారు. క్రాఫ్ట్ బజారులో చేనేత వస్త్రాలు, హస్తకళా వస్తువులను ఏర్పాటు చేశారు. ఈ క్రాఫ్ట్ బజార్‌లో దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన హస్తకళా వస్తువుల విక్రయదారులు స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఉదయం 11 నుంచి రాత్రి 9.30 గంటల వరకు క్రాఫ్ట్ బజారు తెరిచి ఉంటుందని నిర్వాహకుడు ఎం.శ్రీనివాస్ తెలిపారు. ఈ బజారును నెలరోజుల పాటు నిర్వహిస్తామన్నారు. ఖాదీవస్త్రాలు, బెంగాలీ కాటన్ చీరలు, సారంపూర్ వుడ్ ఐటమ్స్, ఇమిటేషన్ జ్యూయలరీ, వరంగల్ టవల్స్, కలంకారీ డ్రెస్సులు, జైపూర్ బెడ్‌షీట్స్, లెదర్ క్రాఫ్ట్, కాశ్మీర్ టాప్స్, రెడీమేడ్ డ్రెస్సులు, ఫ్లవర్ పాట్స్, రాజస్థాన్ గాజులు తదితర క్రాఫ్ట్ వస్తువుల ప్రదర్శన, అమ్మకం జరుగుతుందని వివరించారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాస్ కోరారు.



క్రాఫ్ట్‌బజారులోని స్టాల్స్